www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 252 | బుధవారం | 12- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి



3

## 167 బారే సిండ్రోమ్ కేసులు నమోదు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : మహారాష్ట్రలో గిలియన్ బారే సిండ్రోమ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఇప్పటివరకు 192 అనుమానిత కేసులు నమోదు కాగా, వాటిలో 167 కేసులు నిర్ధారించబడ్డాయి. అంతేకాదు ఈ సిండ్రోమ్ కారణంగా ఏడుగురు

2

## దేశం కొత్త ఇంధన భవిష్యత్తు ప్రణాళిక



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ 2030 నాటికి భారతదేశం 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం ఇండియా ఎనర్జీ వీక్ 2025 కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన క్రమంలో.. దేశం కొత్త ఇంధన భవిష్యత్తు ప్రణాళికలను ప్రకటించారు. ఈ క్రమంలో 2030 నాటికి 500 పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో రాబోయే రెండు దశాబ్దాలు భారతదేశం వృద్ధికి చాలా కీలకమన్నారు. ఈ దశాబ్దాలలో ఎంతో ప్రగతిని సాధిస్తామని మోదీ అన్నారు. ఇదే సమయంలో భారత రైల్వేలు 2030 నాటికి జీరో కార్బన్ ఉద్గారాల లక్ష్యాన్ని సాధించేందుకు కట్టుబడి ఉన్నాయన్నారు. అదనంగా ఏటా 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారతదేశం ప్రస్తుతం

2

## పెద్దన్న దారిలో బ్రిటన్.. అక్రమ వలసలపై ఉక్కుపాదం




తొలిఅడుగు, న్యూఢిల్లీ : రెండేళ్ల క్రితం షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ సినిమా 'డంకీ' అందరికీ గుర్తుండే ఉంటుంది. అక్రమ మార్గాల్లో యునైటెడ్ కింగ్‌డమ్ లోకి చొరబడుతున్న పలువురు భారతీయుల కథను ఇతివృత్తంగా తీసుకుని రూపొందించిన సినిమా ఇది. కేవలం ఇదొక సినిమా కథ కాదు. నిజజీవితంలో నిత్యం

2

## ఏపీలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని రెండు ప్రాంతాల్లో కోళ్ల మరణాలకు బర్డ్ ఫ్లూ వైరస్ కారణమని ల్యాబ్ టెస్ట్‌లలో నిర్ధారణయింది. 15 రోజులుగా వణికిస్తున్న వైరస్ ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా అని భోపాల్‌లోని యానిమల్ డిసీజెస్ ల్యాబ్ తేల్చింది. పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తాడేపల్లిగూడెం,

2

## కోతులకు ఆహారం ఇస్తున్నారా అయితే జైలుకే

- కేసులు పెడతామని పోలీసులు సీరియస్ వార్నింగ్



తొలిఅడుగు, డెస్క్ : మీరు జంతుప్రేమికులే అయ్యుండొచ్చు. ఎక్కడైనా కోతులు కనిపిస్తే వాటికి ఆహారం పెట్టి సరదా పడొచ్చు. కానీ, ఇప్పుడిలా చేసిన

2

# సీఎంతో మందకృష్ణ మాదిగ భేటీ..!



### జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలోని లోపాలపై చర్చ

తొలిఅడుగు, హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ భేటీఅయ్యారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులో భాగంగా విద్య, ఉద్యోగాలలో 3 గ్రూపులుగా వర్గీకరించబడిన ఎస్సీ ఉప కులాల రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన నివేదికపై వారు కీలక చర్చలు చేపట్టారు. నివేదికప మంద కృష్ణ తన అభ్యంతరాలను సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.ఎస్సీ రిజర్వేషన్ కు అనుకూలంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సానుకూలంగా ఉన్నామని..అయితే జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాల వల్ల మాదిగలు, మరికొన్ని ఉపకులాల హక్కులు, వాటా,అస్తిత్వం, భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని

2

## సరిపడా ఇసుకను అందుబాటులో ఉంచండి



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలో ఇసుక లభ్ధిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ (ఇసుక) అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు.

# వైసీపీలో పొమ్మనలేక పొగ


- ఏపీ పాలిటిక్స్‌లో.. హాట్ హాట్ డిస్కషన్ - పార్టీ అధినేతే కొందరికి చెక్ పెట్టే ప్రయత్నాలు



తొలిఅడుగు, అమరావతి : వైసీపీలో ఏదో జరుగుతోంది.. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు ఆ పార్టీని వీడగా.. ఇప్పుడు స్వయంగా ఆ పార్టీ అధినేతే కొందరికి చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారట. ఇప్పుడిదే అంశంపై ఏపీ పాలిటిక్స్‌లో.. ముఖ్యంగా వైసీపీలో హాట్ హాట్ డిస్కషన్ నడుస్తోంది. ఇంతకీ జగన్ రెడ్డి పార్టీలో ఏం జరుగుతోంది. ఎవరిని పంపించేందుకు పొగ పెడుతున్నారు. ఎవరి రాక కోసం ఎవరిని బలి చేసే ప్రయత్నం జరుగుతోంది. ఫ్యాన్ పార్టీలో.. ఓవైపు కొన్ని రెక్కలు తమంతట తాము విడిపోతుంటే.. మరోవైపు.. ఉన్న రెక్కలను సైతం ఊడగొట్టే ప్రయత్నాలను చేస్తున్నారట ఆ పార్టీ అధినేత. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న పార్టీ నేతలు.. ఇవేం పనులు అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో పంక పార్టీ కేవలం 11 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇక టీడీపీ నేతృత్వంలోని కూటమి పార్టీలు భారీ సీట్లతో జయకేతనం ఎగురవేశాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇక అప్పటి నుంచి వైసీపీ పతనం స్టార్ట్ అయ్యింది. ఆ పార్టీకి ఇక భవిష్యత్ లేదని భావించిన పలువురు ముఖ్య నేతలు.. వైసీపీని వీడారు. మరికొందరు వీడే ప్లాన్స్ చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, తాజా రాజ్యసభ సభ్యులు సైతం జగన్‌కు గుడ్ బై చెప్పి.. తలోదారి చూసుకున్నారు. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి బలమైన నాయకుల కొరత ఏర్పడింది. ఇలాంటి క్రమంలో వైసీపీలో ఓ ట్విస్ట్ చోటు చేసుకుంది. సాధారణంగా ఉన్న బలాన్ని కాపాడుకోవడంతో పాటు..

2

## పూర్తిస్థాయిలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు



తొలిఅడుగు, విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధన కోసం రూ. 11, 440 కోట్లు నిధులు ఇవ్వడం బాగానే ఉన్నా.. ఉద్యోగులకు పూర్తిస్థాయిలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని వైసీపీ ఎంపీ వైవీ

2

## రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదు



తొలిఅడుగు, రంగారెడ్డి జిల్లా (చేవెళ్ల): రామ రాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్ ఇచ్చారు. చిలుకూరు బాలా జీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య,

2

# 167 బారే సిండ్రోమ్ కేసులు నమోదు

మొదటిపేజీ తరువాయి

మరణించడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఒకరు అని నిర్ధారించబడగా, ఇతర 6 కేసులపై అనుమానాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ కేసులు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో నమోదయ్యాయి. అందులో పూణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 39, ఇతర గ్రామాల నుంచి 91, పింప్రి చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 29, పూణే గ్రామీణ ప్రాంతంలో 25, ఇతర జిల్లాల నుంచి 8 కేసులు రికార్డయ్యాయి. ప్రస్తుతం 48 మంది రోగులు తీవ్రంగా జబ్బు పడగా, ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నారు. అందులో 21 మంది వెంటిలేటర్లపై ఉన్నారు. కానీ 91 మంది రోగులు మాత్రం చికిత్స అనంతరం ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు. ఈ కేసులు పెరుగుదల నేపథ్యంలో మహారాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది. ప్రభావిత ప్రాంతాలలో నిఘాను పెంచి చర్యలను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ వ్యాధి వ్యాప్తి నేపథ్యంలో ఫిబ్రవరి 6న, పూణే నగరం సింహగఢ్ రోడ్డులోని నాందేడ్ గ్రామం, ధయారి, పరిసర ప్రాంతాలలో 30 ప్రైవేట్ నీటి సరఫరా ప్లాంట్లను సీజ్ చేశారు. ఈ ప్రాంతాలలో నీటి మూలాలపై పరిస్థితిని పరిశీలించి సీజ్ చేసింది. ఈ ప్లాంట్లు నీటిని సరఫరా చేసే ముందు సరైన నిబంధనలు పాటించడం లేదని, అందులో కొన్ని ప్లాంట్లలో అస్వచ్ఛమైన నీటి నమూనాలు ఉన్నాయని వెల్లడించారు. కొన్ని ప్లాంట్లలో కోలి బ్యాక్టీరియా కలుషితం అయినట్లు గుర్తించింది. అలాగే కొన్ని ప్లాంట్లలో నీటిని శుద్ధి చేసే ప్రక్రియలు సరైన విధంగా నిర్వహించబడటం లేదని అధికారులు పేర్కొన్నారు.

# పెద్దన్న దారిలో బ్రిటన్.. అక్రమ వలసలపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

జరుగుతున్న ఉదంతాలే ఇవి. వీటిలో అగ్రరాజ్యం అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి ఆంగ్లం మాట్లాడే దేశాలకు భారత ఉపఖండం నుంచి అక్రమ వలసలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఆయా దేశాల్లో గతంలో ఉన్న ప్రభుత్వాలు చూసీచూడనట్టు వ్యవహరించినప్పటికీ.. ఇప్పుడు రెండు దేశాల్లోనూ మారిన ప్రభుత్వాలు అక్రమ వలసలపై కఠిన వైఖరిని ఎంచుకున్నాయి. అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన మరుక్షణం నుంచే అక్రమ వలసదారుల ఏరివేత మొదలుపెట్టారు. వారందరినీ నిర్బంధించి చేతులకు, కాళ్లకు గొలుసులు వేసి మరీ తమ రక్షణ విమానాల్లో వెనక్కి పంపించడం మొదలుపెట్టారు. ట్రంప్ దారిలో యూకే ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు. నిజానికి ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ప్రక్రియ మొదలుపెట్టినప్పటికీ.. అమెరికా యాక్షన్ చూసిన తర్వాత తమ దేశంలో చేపడుతున్న చర్యలను మరింత వేగవంతం చేశారు.

– అక్రమ వలసలు కేరాఫ్ ఇండియన్ రెస్టారెంట్స్

యూకే సహా వివిధ యూరోపియన్ దేశాల్లో భారతీయ రెస్టారెంట్లలో పనిచేస్తున్న సిబ్బందిలో అత్యధికంగా అక్రమమార్గాల్లో వచ్చినవారే ఉంటున్నారు. వాటిలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి భారత ఉపఖండ దేశాలతో పాటు భారతదేశం నుంచి వెళ్తున్నవారు కూడా ఉంటున్నారు. భారతీయుల్లో స్టూడెంట్ వీసాపై వెళ్లి, చదువు పూర్తయిన తర్వాత వెనక్కి రాకుండా అక్కడే ఇలాంటి రెస్టారెంట్లు, నైట్ బార్లు, కన్వీనియన్స్ స్టోర్లలో పనిచేస్తున్నారు. బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్ వాసులు ఎక్కువగా రెస్టారెంట్లలో వంట సిబ్బందిగా, సర్వర్లుగా పనిచేస్తున్నారు. ఇలాంటి భారతీయ రెస్టారెంట్లు నిర్వహించే అందరూ భారతీయులే అనుకుంటే పొరపాటే. చాలా రెస్టారెంట్లను పాకిస్తాన్ నుంచి వెళ్లి అక్కడ స్థిరపడ్డవారు నిర్వహిస్తున్నారు. అలాంటి రెస్టారెంట్లలో పనిచేస్తున్న సిబ్బందిలోనే ఎక్కువ శాతం అక్రమ వలసదారులు ఉంటున్నారు. అందుకే యూకే ప్రభుత్వం ఆ దేశంలో ఉన్న భారతీయ రెస్టారెంట్లే లక్ష్యంగా ఎంచుకుని మెరుపు దాడులు చేస్తోంది. గత ఏడాదితో పోల్చితే ఈ దాడులు, తనిఖీలు 3-4 రెట్లు పెరిగాయి. అలాగే అరెస్టవుతున్న అక్రమ వలసదారుల సంఖ్య కూడా పెరిగింది. యూకే హోంశాఖ ఆధ్వర్యం జరుగుతున్న ఈ దాడులు భారతీయ రెస్టారెంట్లు, టేక్‌అవేలు, కేఫ్‌లతో పాటు ఆహార, పానీయాల పరిశ్రమ, పొగాకు పరిశ్రమకు చెందిన ఔట్‌లెట్లపై ఎక్కువగా జరుగుతున్నాయి. ఉత్తర ఇంగ్లాండ్‌లోని హంబర్‌సైడ్‌లో ఒక భారతీయ రెస్టారెంట్‌లో నిర్వహించిన తనిఖీల అనంతరం ఏడుగురిని అరెస్టు చేయగా మరో నలుగురిని నిర్బంధించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో దేశవ్యాప్తంగా మొత్తం 828 ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టగా.. 609 అరెస్టులు జరిగాయని యూకే హోంశాఖ కార్యదర్శి య్వెట్టె కూపర్ వెల్లడించారు. "తమ ప్రాణాలను సైతం ఫణంగా పెడుతూ చిన్నచిన్న పడవల్లో సముద్రం దాటి మా దేశంలోకి అడుగుపెడుతున్నారు. వారంతా మా దేశ వలస చట్టాలను ఉల్లంఘించడమే కాదు, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారు" అంటూ కూపర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏపీలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ

మొదటిపేజీ తరువాయి

ఉంగుటూరు, భీమడోలు, కొల్లేరు సమీప ప్రాంతాల్లో గత వారం పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. కాకినాడ, ఏలూరు పశు సంవర్ధకశాఖ అధికారులు చనిపోయిన కోళ్ల నుంచి రక్తనమూనాలు తీసి భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపారు. తణుకు మండలం వేల్పూరు, పెరవలి మండలం కానూరు గ్రామాల్లో చనిపోయిన కోళ్లకు హెచ్‌5ఎన్‌1 పాజిటివ్‌గా పరీక్షల్లో నిర్ధారణ అయింది. ల్యాబ్ రిపోర్ట్ రావడంతో రాజమండ్రి కలెక్టరేట్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ప్రశాంతి. వేల్పూరు, కానూరు గ్రామాల పరిధిలో ఒక కిలోమీటర్ రెడ్ జోన్, పది కిలోమీటర్లు సర్వైలెన్స్ జోన్‌గా ప్రకటించి.. ఆదేశాలు జారీ చేశారు. ఇక బర్డ్ ఫ్లూగా తేలిన రెండు ఫారాల్లోని కోళ్లు, గుడ్లను పూడ్చిపెట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చారు. పూడ్చిపెట్టే ఒక్కో కోడికి రూ.90 చొప్పున పరిహారం అందిస్తామన్నారు. కొల్లేరు సరస్సుకు వలస పక్షులు ఎక్కువగా రావడం వల్ల వాటి ద్వారా కోళ్లకు వైరస్ వ్యాపించి ఉంటుందని పశువైద్యులు భావిస్తున్నారు. ఫౌల్ట్రీ యజమానులు జీవభద్రతా చర్యలు పాటించకపోవడం, చనిపోయిన కోళ్లను శాస్త్రీయంగా ఖననం చేయకపోవడం కూడా వ్యాధి విస్తరణకు కారణంగా చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటే ఈ వైరస్ బ్రతకలేదని ప్రస్తుతం రాష్ట్రంలోని అధికశాతం ప్రాంతాల్లో 34 డిగ్రీల పైనే నమోదవుతుంది. బర్డ్‌ఫ్లూ అంటువ్యాధి.. ఇది మనుషులకూ వ్యాపించవచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు సూచించారు. ఇక వైరస్ సోకని కోడి మాంసాన్ని, గుడ్లను బాగా ఉడికించి తినాలన్నారు. కోడిమాంసం, గుడ్లను మనం 100 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడికిస్తాం. అప్పుడు ఎలాంటి వైరస్ ప్రభావం ఉండదని చెప్పారు. సరిగ్గా ఉడికించకుండా నిర్లక్ష్యం చేసి తింటే.. ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే అని హెచ్చరించారు.

# దేశం కొత్త ఇంధన భవిష్యత్తు ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద సౌర విద్యుత్ ఉత్పత్తి దేశంగా ఉంది. ఈ క్రమంలో శిలాజేతర ఇంధన శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచినట్లు ప్రధాని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఇథనాల్ మిశ్రమ వినియోగం 19 శాతం పెరిగిందని, 2025 నాటికి 20 శాతం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ చెప్పారు. ఈ క్రమంలో ఇండియా బయోఫ్యూయల్ విభాగంలో 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఫీడ్‌స్టాక్ మద్దతుతో వేగవంతమైన వృద్ధిని సాధించగలదని మోదీ ధీమా వ్యక్తం చేశారు. 20 అధ్యక్షత వహించిన సమయంలో గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్ స్థాపించారు. ఇప్పటివరకు 28 దేశాలు, 12 అంతర్జాతీయ సంస్థలు దీనిలో చేరాయి. ఈ నేపథ్యంలో భారతదేశం తన హైడ్రోకార్బన్ వనరులను మరింత సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు మోదీ. భారతదేశం గ్యాస్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తూ, సహజ వాయువు రంగంలో అధిక శాతం వాటా పొందేందుకు ప్రయత్నాలు చేస్తోందని మోదీ అన్నారు.

# కోతులకు ఆహారం ఇస్తున్నారా అయితే జైలుకే

మొదటిపేజీ తరువాయి

వారిపై కేసులు పెడతామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వాటికి ఎట్టిపరిస్థితుల్లో ఆహారం పెట్టకూడదని సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు. ఎందుకంటే మీరు చేసే ఈ చిన్న పని వల్ల వానరాలు తమ సహజ జీవన శైలిని కోల్పోతున్నాయని అధికారులు వాపోతున్నారు. మనుషులు అందించే పండ్లు, కూరగాయల్లో ఉండే హానికర మైన పెస్టిసైడ్లు ఆ మూగజీవాల ప్రాణాలు తీస్తున్నాయట. అవి అడవుల్లో సహజంగా దొరికే ఆహారాన్ని తినడం మానేసి మనుషులు పెట్టే చిరుతిళ్ల కోసం రోడ్లపై ఎదురుచూస్తున్నాయట. ఎక్కడైనా వాహనాలు కనిపిస్తే వాటి వెంట పరిగెడుతూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా వాటికి అందించే బిస్కెట్లు, బ్రెడ్లు, ఇతర స్నాక్స్ కారణంగా అవి రోగాల పాలవుతున్నాయి. దీంతో ఇకపై ఇలా చేసే వారిపై చట్టప్రకారం కేసులు పెడతామని అధికారులు చెప్తున్నారు.

– ప్రయాణికులపై దాడులు.. ఇటీవల తెలంగాణలోని మంచిర్యాల జిల్లా జన్నారం అడవుల్లోని బీజాపూర్, భీమారం మండలాల్లో ఫారెస్ట్ అధికారులు సర్వే నిర్వహించారు. కొందరు వ్యక్తులు అడవుల్లోకి వెళ్లిమరీ వాటికి ఆహారాన్ని వేస్తున్నట్టుగా గుర్తించారు. ఈ విషయం అధికారుల నజర్లో పడింది. మంచిర్యాల చెన్నూర్ రూట్ హైవేల్లో ఎక్కడ చూసినా కోతుల గుంపులే కనిపిస్తుంటాయట. ఆ చుట్టుపక్కల ఉన్న నిర్మల్, ఆదిలాబాద్ రూట్లలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో అవి మనుషులంటే భయం కోల్పోతున్నాయి. ఏకంగా బైక్ పై వెళ్తున్న వారిపై దాడులకు దిగుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

# సీఎంతో మందకృష్ణ మాదిగ భేటీ!

మొదటిపేజీ తరువాయి



మంద కృష్ణ తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి ముందు పలు సూచనలు, ప్రతిపాదనలు పెట్టారు. వాటిపై ఈ భేటీలో చర్చలు కొనసాగుతున్నాయి. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కే.కేశవరావు,సీఎం సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ సహా పలు దళిత సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి

ఖండిస్తున్నామని అన్నారు. ఇవాళ(మంగళవారం) చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడా రు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచా లని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని మంత్రి శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

# వైసీపీలో పొమ్మనలేక పొగ

మొదటిపేజీ తరువాయి

కొత్త బలాన్ని తెచ్చుకోవడం కోసం ఏ పార్టీ అయినా.. ఏ రాజకీయ నాయకుడైనా ప్రయత్నిస్తారు. కానీ, వైసీపీలో మాత్రం సీన్ రివర్స్ అవుతోంది. అందుకే ఈ విషయంలో పెద్ద చర్చనీయాంశమైంది. ఇంతకాలం నేతలు తమ పొలిటికల్ కెరీర్ కోసం వైసీపీని వీడుతూ వస్తుండగా.. ఇప్పుడు వైసీపీ అధినేతే స్వయంగా కొందరిని పంపించే ప్రయత్నాలు చేస్తున్నారట. మాజీ మంత్రి రోజాను పార్టీ నుంచే సాగనంపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. రోజా సేవలు ఇక చాలని.. బలమైన నాయకుడు అవసరమని వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నారట. ఇందులో భాగంగానే.. గాలి ముద్దు కృష్ణమ నాయుడు రెండో కుమారుడిని వైసీపీలోకి చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు జగన్. యువ నాయకుడు గాలి జగదీష్.. బుధవారం నాడు జగన్ సమక్షంలో వైసీపీలో చేరే అవకాశం ఉందంటున్నారు.అయితే, ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. జగదీష్ చేరికపై రోజాకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదట. ఈ విషయంపైనా వైసీపీలో బిగ్ డిస్కషన్ నడుస్తోంది. నగరి నియోజకవర్గానికి రోజాను దూరం చేయాలనే.. జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరిలో రోజా ఘోరంగా ఓడిపోయింది. రోజా నాయకత్వాన్ని వైసీపీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. దాని ఫలితమే.. అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఓటమి. గ్రామ స్థాయిలో సర్పంచ్ నుంచి.. జడ్పీటీసీ వరకు చాలా మంది వైసీపీ నాయకులు రోజాని వ్యతిరేకించి.. రోజాకు వ్యతిరేకంగా పని చేశారు. ఇప్పటికీ ఆమె నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. పార్టీ అధినేత జగన్‌కు రోజాపై అనేక ఫిర్యాదులు కూడా చేశారు. ఈ క్రమంలోనే.. ఇక రోజా సేవలకు సెలవు చెప్పాలని జగన్ డిసైడ్ అయ్యారట. ఇందులో భాగంగానే యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తున్నారట.వాస్తవానికి జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు రోజా వైసీపీ కోసం చాలా ఫైట్ చేశారు. ఆయన ప్రత్యర్థులు చేసిన కామెంట్స్, విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చేశారు

# ఉద్యోగులకు పూర్తిస్థాయిలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు

మొదటిపేజీ తరువాయి

సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ రాష్ట్ర సమస్యల్ని కేంద్రం దృష్టికి తెచ్చి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుంటే.. టీడీపీ సభ్యులు మాత్రం వైఎస్ఆర్సీపీ మీద ఆరోపణలు చేయడానికే పరిమితం అయ్యారని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశాఖ రైల్వే జోన్ ఇచ్చినప్పటికీ వాల్తేరు డివిజన్ పూర్తిగా ఇందులో ఉండేలా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే పోలవరం ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్ట్ 45.7 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేయాలని తమ ప్రభుత్వ హయాంలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపించామని, అయితే, టీడీపీ అధికారంలోకి వచ్చాక 41.5 మీటర్లకు తగ్గించడమే కాకుండా, సవరించిన అంచనా వ్యయం కూడా తగ్గించిన్నారు. ఎత్తు తగ్గడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు నీరు అందించడం సాధ్యం కాదన్నారు. ఎత్తు తగ్గడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయి మొత్తం ప్రాజెక్టు ప్రయోజనాలేవీ నెరవేరని పరిస్థితి ఏర్పడుతుందని వ్యాఖ్యానించారు.

## అనాధ పిల్లలకు అండగా నిలిచి అప్పన్న హస్తం అందించిన కొలుముల దామోదర్ యాదవ్



తొలిఅడుగు, ధర్మారం, ఫిబ్రవరి 11 : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల ఖానంపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలైన కల్వల రజిత సతీష్ దంపతులు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా, కుమారుడు హర్షవర్ధన్ (13) కుమార్తె తనుషా (7)అనాధలుగా మారారు. కనీసం బతకడానికి ఎలాంటి ఆధారం కూడా లేకపోవడంతో ఈ విషయాన్ని చరవాణి ద్వారా కానంపల్లి గ్రామ యూత్ నాయకులు కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడాకు విషయం వివరించారు. వెంటనే స్పందించి తాత్కాలికంగా 10,000 పదివేల రూపాయలు పంపించడంతో ఆ రూపాయలను, ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పులు నాగరాజు, ఖానంపల్లి యువ చైతన్య యూత్ అసోసియేషన్ వాళ్ల ఆధ్వర్యంలో పిల్లలకు అందించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బెజ్జంకి రాజేందర్ ఉపాధ్యక్షులు గుర్రం సురేష్ ఉదయ్ సాయి రాజు అజయ్ కార్తీక్ గ్రామ ప్రజలు శ్రీధర్ సత్తయ్య సతీష్ లచ్చయ్య భీమయ్య తదితరులు పాల్గొనగా అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ యువ చైతన్య యూత్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ... అడగగానే వెంటనే స్పందించి అనాధ పిల్లలకు అప్పన్న హస్తం అందించి ఆపద్బాంధవుడులా పిల్లలకు ఆర్థిక సాయం పంపినందుకు అందరూ కొలుముల దామోదర్ యాదవ్ కు ధన్యవాదములు తెలిపారు.

## బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

– సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బీరు లావణ్య



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 11: జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు మంగళవారం 19వ రోజు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బీరు లావణ్య దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ న్యాయమైన దీక్షలకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఉంటుంది అని అన్నారు. ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు కేవీపీఎస్ గా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ . ఈ ప్రజలకు ఐదువ జిల్లా మహిళా సంఘం అండగా ఉంటుందని వారు అన్నారు వెంటనే ప్రభుత్వ కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది రేపు ఈక్కడ ఎండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్

దీక్షలు కూర్చున్నవారు

నామోజు విజయ గంపల పోషల్ల బొల్లం సారమ్మ బందారం భార్గవి గాది లక్ష్మి కళ్లెం స్వప్న బిట్ల రాములు కొండ అంజమ్మ బచ్చ పార్జాత గాదె లక్ష్మి అంజమ్మ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఇండ్ల పాట్లు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే రోడ్డు పనులు చేపట్టాలి

– మోకు కనకారెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 11 : జనగామ పట్టణంలో హైదరాబాదు రోడ్డులోని ఎన్ హెచ్ 163 రోడ్డును ఆనుకొని పసరమడ్ల స్టేజి వరకు నిర్మాణం చేస్తున్న బైపాస్ రోడ్డులో ఫ్లాట్లను కోల్పోతున్న బాధిత ప్లాటు యజమానులకు నష్టపరిహారం చెల్లించినాకనే పనులు చేపట్టాలి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం జనగామ జిల్లా కార్యాలయంలో బైపాస్ లో ప్లాట్లు కోల్పోతున్న ప్లాట్ యజమానుల సమావేశం బూడిద గోపి అధ్యక్షతన వేమునూరి రాజేంద్రప్రసాద్.ఈసమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతులు కార్మికులు చిన్న వ్యాపారులు మధ్యతరగతి ఉద్యోగులు రూపాయి రూపాయి కూడా పెట్టుకుని పిల్లల భవిష్యత్తు కోసం వారి భవిష్యత్తు కోసం జనగామ పట్టణంలోని శివారు ప్రాంతాలలో ప్లాట్లు కొనుక్కున్నారని వారి ప్లాట్లల్లో అభివృద్ధి పేరుతో ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న బైపాస్ రోడ్డు వల్ల వందలాది మంది ప్రజల ఇళ్ల స్థలాల జాగను కోల్పోతున్నారని అభివృద్ధి పేరుతో వాళ్లకు అన్యాయం చేయవద్దని రోడ్డు నిర్మాణం జరిగితే సౌకర్యం వస్తది.కావచ్చు ఆసౌకర్యం పేరుతో అనేకమంది రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వారికి నోటీసులు ఇచ్చి ఎవరి జాగ ఎంత పోవుతుందో వారి జాబితాను విడుదల చేసి ముందుగా వారికి నష్టపరిహారం అందించిన తరువాతనే రోడ్డు పనులు చేపట్టాలని ఇటీవల జనవరి నెలలో సుప్రీంకోర్టు కూడా తీర్పు వెలువరించిన విషయాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోవాలని హడావుడిగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం కోసం బాధితులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అందుకోసం ప్రస్తుత ప్రైవేటు మార్కెట్ రేటు ప్రకారం గజం ఒక్కంటికి 15 వేల రూపాయల ఇవ్వాలని లేకుంటే కోల్పోతున్న జాగాకు సమానమైన జాగా ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుల పక్షాన సిపిఎం అండగా నిలబడుతుందని సమరశీల పోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు. అనంతరం బైపాస్ రోడ్డు ప్లాట్లు కోల్పోతున్న బాధితుల పక్షాన పోరాటం

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

– ఎస్ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్.



తొలి అడుగు, ఇల్లంతకుంట, ఫిబ్రవరి 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని ఓబులాపూర్ గ్రామంలో సిరిసిల్ల ఎస్పి రాహుల్ హెగ్డే సూచనల మేరకు మీ కోసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిధి గా సిరిసిల్ల రూరల్ సిఐ రావడం జరిగింది. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, అంతేకాకుండా ప్రతి వాహన దారుడు వాహనం నడిపే టప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని,100 డయల్, మూఢ నమ్మకాల లాంటి వాటి మీద అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో సిరిసిల్ల సిఐ మొగిలి, ఎస్ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్,పోలీసు బృందం,గ్రామ వీపీవో తిరుపతి గ్రామ ప్రజలు, యువతి యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడాలి

– తహసీల్దార్ కు వినతి



తొలి అడుగు, హత్నూర, ఫిబ్రవరి 11 : హత్నూర మండలం కాసాల గ్రామంలో 336 సర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూములను కొంతమంది కబ్జా చేసి ఇతరులకు రెంటుకిస్తున్నటువంటి పరిస్థితి ఉంది. అట్టి భూమిలో 2007-2008 సంవత్సరంలో అట్టి భూమిలో తాసిల్దార్ నాగేష్ బోర్డులు పెట్టారు ఆ బోర్డులను తొలగించి కబ్జా చేశారు పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం అర్హుల జాబితాను ప్రకటించింది. అట్టి భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకోవడం సరైనది కాదు. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి. పేదల ఇళ్ల స్థలాలకు దక్కాల్సినటువంటి భూములు కొంతమంది అనర్హులు కబ్జా చేశారు వారిపై చర్యలు తీసుకుని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ కోరుతుంది శేఖర్ బి ఇంద్రసేన రమేష్, గఫూర్, తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత.

– ఇద్దరి రిమాండ్



తొలి అడుగు, ఇల్లంతకుంట, ఫిబ్రవరి 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని పొత్తూరు గ్రామ శివారులో గల బిక్కవాగు నుండి ఇల్లంతకుంట గ్రామం నకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నరనే సమాచారం మేరకు కందికట్కూరులోఇసుక ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది. ట్రాక్టర్ ఓనర్ రంగు రజనీకాంత్, డ్రైవర్ మామిండ్ల పర్శరాములు ను రిమాండు చెయ్యడం జరిగిందని ఎస్ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్ తెలియ జేశారు.

# విద్యార్థులకు బూట్లు పంపిణీ



తొలి అడుగు, ఇల్లంతకుంట, ఫిబ్రవరి 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి తొమ్మిదవ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎస్ వీరారెడ్డి, ఆర్ రమణారెడ్డి, టి సాంబశివుడు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కూనబోయిన వినోద ఆధ్వర్యంలో 168 మంది విద్యార్థులకు 50 వేల విలువ గల బూట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సి హెచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, తల్లి దండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని పట్టుదలతో బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని తల్లి దండ్రులకు,విద్య నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాలు అత్యధికంగా అమ్ముడయ్యే రాష్ట్రాలు




తొలి అడుగు, దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని వాహనాల కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో చాలా మంది వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పట్ల క్రేజ్ వేగంగా పెరుగుతోంది. ప్రజలు ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో %జు౦%లను కొనుగోలు చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు బాగా పెరిగాయి. అవి ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా పనిచేశాయి. ఈ అద్భుతమైన పనితీరు వెనుక అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి జనాభా పరిమాణం, సబ్సిడీ వంటి విధానాలు. అందుకే ఎలక్ట్రిక్ టూ-వీలర్లు, ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల పరంగా టాప్ 10 రాష్ట్రాలు ఏవో తెలుసుకుందాం.. 2024 సంవత్సరంలో 2,10,174 యూనిట్ల అమ్మకాలతో మహారాష్ట్ర ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలలో అగ్రస్థానంలో ఉంది. 2024 సంవత్సరంలో దేశంలో అమ్ముడైన మొత్తం 691,340 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలలో ఇది దాదాపు 30 శాతం. మహారాష్ట్ర దేశ ఆర్థిక రాజధానిగా ప్రసిద్ధి చెందింది. ఆటో కంపెనీలకు కూడా ప్రధాన కేంద్రంగా ఉంది. అనేక తయారీ యూనిట్లు పూణే, ఔరంగాబాద్‌లలో ఉన్నాయి. ప్రసిద్ధ ఎలక్ట్రిక్ స్కూటర్ బజాజ్ చేతక్ కూడా పూణేలో తయారు అవుతోంది. ఈ జాబితాలో కర్ణాటక రెండవ స్థానంలో ఉంది. 2024 సంవత్సరంలో 1,55,454 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కర్ణాటక దేశంలోని ఆటో తయారీ కేంద్రాలలో ఒకటి. ద్విచక్ర వాహన విభాగంలో ఒక పెద్ద పేరు ఏథర్ ఎనర్జీ, దీని ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. 2024 సంవత్సరంలో 1,14,762 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. తమిళనాడు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలలో మూడవ స్థానంలో ఉంది.

# మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 11 : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురువాయిగూడెం గ్రామం నందు తెల్ల మద్ది చెట్టు తొర్ర లో స్వయంభులై వెలసిన మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో తెల్లవారుజామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాత సేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు.

అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తమలపాకులతో విశేష పూజలు జరిగాయి స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం మరియు రథసప్తమి కావడంతో దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరి దర్శించుకున్నారు. భక్తుల హనుమత్ నామస్మరణతో ఆలయం మారుమూరోగింది. భక్తులు స్వామివారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి స్వామి తమ కోర్కెలు తీర్చి కొంగుబంగారంగా భక్తులు కొలుస్తారు. మధ్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల రూపేనా రూ1,28,653/- సమకూరినది సుమారు 1500 మంది భక్తులు స్వామివారి నిత్య అన్నదాన పత్రం నందు అన్న ప్రసాద వితరణ చేశారు. స్వామివారి దర్శనం ఇచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షకులు జవాది కృష్ణ, కొరగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిని ఆర్ వి చందన తెలిపారు.

# రాజశేఖర్ విజయానికి సమిష్టిగా కృషి చేద్దాం

**- శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 11 : కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ఐక్యంగా కృషి చేద్దామని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. చింతలపూడి మండలంలోని మాల మాదిగ సామాజిక వర్గాల ప్రముఖులతో సమన్వయ సమయసం నిర్వహించి, రాజశేఖర్ విజయమే మన లక్ష్యమని అఖండ మెజారిటీతో గెలిపించడం మన ముందున్న సవాల్గా పరిగణించాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో చింతలపూడి నియోజకవర్గ ప్రత్యేకత ను చాటే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలియజేశారు.

# మద్యం సరఫరా చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న అధికారులు




తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 11 : ఇవాళ సామాజిక మాధ్యమాలలో మద్యం బెల్ షాపులకు డోర్ డెలివరీ చేస్తున్న వ్యాన్ శీర్షిక వచ్చిన వార్తపై డైరెక్టర్ ఎక్సైజ్ ఇన్ఫర్మేషన్ శ్రీ రాహుల్ దేవ్ శర్మ ఆదేశంలో మేరకు స్టేట్ ట్రాన్స్ ఫోర్ట్ సిబ్బంది డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి శ్రీలత సూచనతో ఏలూరు ఎన్ ఫోర్స్మెంట్ వారు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మంగళవారం కుకునూరులో దాడులు జరిపారు. ఈ దాడులలో కుకునూరు మండలంలోని బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగింది. వారి ఇచ్చిన సమాచారం మేరకు వారికి వ్యాన్లు ఉప్పేరు మద్యం షాపు నుండి మద్యం సరఫరా చేసిన చిన్ని రవికుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేయడానికి ప్రయత్నించగా సదరు వ్యక్తి వాహనాన్ని %ూజా౩9 ఎు%2190 వదిలి తప్పించుకుపోగా అతను కోసం గాలింపు జరుగుతుందని తెలిపారు. మద్యం సరఫరా చేసిన మద్యం షాపులపై కూడా తదుపరి చర్యలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పట్టుబడిన బడుగుల నాగేశ్వరావు వ్యక్తి నుండి 12 మద్యం సీసాలు సంద్రు నరేష్ నుండి పది మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని వారికి మద్యం సరఫరా చేసిన వ్యాన్ కూడా సీజ్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ దాడుల్లో ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఏ‌తః పాల్గొన్నారు.

# మరో రంగంలోకి ప్రవేశించిన ముఖేష్ అంబానీ..

తొలి అడుగు,: ముఖేష్ అంబానీ.. ప్రపంచంలోనే అత్యంత ధనికుల జాబితాలో ఉన్నారు. అంబానీ వ్యాపారం రంగంలో దూసుకుపోతున్నారు. ఇప్పుడు మరో సరికొత్త రంగంలోకి అడుగు పెట్టారు. ఓ కంపెనీలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డ్రింగ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. రిటైల్, టెలికాం రంగాలలో సంచలనం సృష్టించిన తర్వాత ముఖేష్ అంబానీ. రిటైల్, టెలికాం రంగాలలో సంచలనం సృష్టించిన తర్వాత ముఖేష్ అంబానీ కంపెనీ రిలయన్స్ ఇప్పుడు స్పోర్ట్స్ డ్రింక్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సోమవారం 'స్పిన్నర్' అనే స్పోర్ట్స్ డ్రింక్‌ను విడుదల చేసింది. ఆ కంపెనీ ఈ పానీయాన్ని దిగ్గజ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ కంపెనీతో కలిసి తయారు చేసింది. ఈ పానీయం గురించి ప్రత్యేకత ఏమిటంటే కంపెనీ దాని ధరను కేవలం రూ.10గా నిర్ణయించింది. ఈ స్పోర్ట్స్ డ్రింక్ రాబోయే 3 సంవత్సరాలలో %వి%1 బిలియన్ స్పోర్ట్స్ పానీయాల మార్కెట్‌ను సృష్టించడంలో సహాయపడుతుందని కంపెనీ తెలిపింది. స్పిన్నర్ పానీయాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, దాని అమ్మకాలను పెంచడానికి కంపెనీ లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ వంటి ఐపిఎల్ జట్లతో కూడా భాగస్వామ్యం కుదుర్చుకుంది. రిలయన్స్ స్పిన్నర్‌ను 3 రుచులలో విడుదల చేసింది. ఈ స్పోర్ట్స్ డ్రింక్ నిమ్మ, నారింజ, నైట్రో బ్లూ రంగులలో లభిస్తుంది. ఈ లాంచ్ సందర్భంగా శ్రీలంక దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ, దీని పట్ల నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఒక క్రీడాకారుడిగా, స్పోర్ట్స్ డ్రింక్స్ అవసరాన్ని నేను అర్థం చేసుకున్నాను. అలాగే స్పిన్నర్ ప్రతి భారతీయుడు హైడ్రేటెడ్ గా ఉండటానికి సహాయపడుతుందని నేను ఆశిస్తున్నాను అని అన్నారు. రిలయన్స్ స్పోర్ట్స్ డ్రింక్స్ తయారు చేయడానికి ముత్తయ్య మురళీధరన్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. మురళీధరన్ కు చెందిన ముత్తయ్య బెవరేజెస్ కంపెనీ క్రీడా పానీయాలను తయారు చేస్తుంది. ఇప్పుడు ఈ భాగస్వామ్యం తర్వాత, స్పిన్నర్ స్పోర్ట్స్ డ్రింక్‌ను మైసూర్‌లోని మురళీధరన్ కంపెనీ ప్లాంట్‌లో కూడా తయారు చేస్తారు. స్పిన్నర్ ప్రారంభించిన తర్వాత, ఆ కంపెనీ స్పోర్ట్స్ డ్రింక్ మార్కెట్‌లో కోకా-కోలా, పెప్సికో వంటి కంపెనీలతో పోటీ పడుతుందని భావిస్తున్నారు. కోకా-కోలా కంపెనీ ఈ రంగంలోకి 3 సంవత్సరాల క్రితం ప్రవేశించింది. పెప్సికో దాని 500%ఎత్రీ% బాటిల్ ధర రూ. 50 ఉంటే రిలయన్స్ స్పిన్నర్‌ను రూ. 10 కి ప్రారంభించింది.

# సంపాదకీయం

వలసదారుల్ని వెనక్కు పంపలేరా?

అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారిని వెనక్కు పంపుతుంటే భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. దేశం లోకి చొరబడిన అక్రమవలసదారులను వెనక్కు పంపకుండా కాలయాపన చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం అసోం ప్రభుత్వంపై ఇటీవల ఆగ్రహించడం గమనార్హం. వారిని పంపించడానికి ముహూర్తం కోసం చూస్తున్నారా అని వ్యాఖ్యానించింది. 'వారి దేశం ఏదో మీకు తెలుసు. వారి చిరునామా ఏదో తెలిసేవరకు మీరు ఎలా వేచి ఉంటారు? వారు ఎక్కడికి వెళ్లాలో ఆ దేశం నిర్ణయించుకుంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారిని వెనక్కు పంపే విషయంలో విదేశాంగ మంత్రిత్వశాఖ సహాయం కోరుతూ ఎందుకు ప్రతిపాదనను సమర్పించలేదని నిలదీసింది. అక్రమవలసదారులను వెనక్కు పంపడంలో అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాల్సిన అవసరం ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన వారు, అక్రమ వలసదారులు లక్షల సంఖ్యలో ఉన్నారు. అటువంటివారిలో 18,000 మంది భారతీయులున్నారని అమెరికా ప్రభుత్వం గుర్తించి వెనక్కు పంపడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మన దేశంలో అక్రమ చొరబాటుదారులుగా గుర్తించిన వారిని వెంటనే వెనక్కు పంపకుండా తీరని జాప్యం చేస్తున్న అసోం ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు కలిగిన పశ్చిమబెంగాల్, అసోం వంటి రాష్ట్రాల్లో అక్రమ చొరబాట్ల సమస్య చాలా ఎక్కువగా ఉంది. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో ఉన్న పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌కు చెందిన అక్రమవలసదారులను వెనక్కు పంపడం లేదు.ఎందుకనో వీరికి ఓటరు గుర్తింపు కార్డుతో సహా మిగతా ప్రయోజనాలన్నీ ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతుండడంలో రాజకీయ మతలబు ఏదో ఉందని విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ బంగ్లాదేశీ చొరబాటుదారులు స్థానిక ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని, మతోన్మాదంతో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికుల నుంచి ఆందోళనలు వస్తున్నాయి. ఈ పరిస్థితిని గమనించి కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాల్లో నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సి)ని తీసుకు వచ్చి అక్రమ చొరబాటుదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. అలా గుర్తించిన వారిని వెనక్కు పంపే ప్రయత్నంలో డిటెన్షన్ సెంటర్లలో చేర్చింది. అలాంటి గుర్తించిన 63 మందిని వెనక్కు పంపకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకసారి ఒక వ్యక్తిని అక్రమ చొరబాటుదారుగా గుర్తించాక, వెనక్కు పంపించాల్సిందే. ఆర్టికల్ 21 ప్రకారం సుదీర్ఘకాలం డిటెన్షన్ సెంటర్లలో నిర్బంధించి ఉంచడం చెల్లదు. అందుకనే రెండు వారాల్లో వారిని తిరిగి వెనక్కు పంపేయాలని, అలా పంపించినట్టు అఫిడవిట్ సమర్పించాలని అసోం ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. అయితే అసోం సీనియర్ అధికారి వర్గాలు ఈ విషయంలో తామే నిర్ణయం తీసుకోలేమని, వారిని వెనక్కు పంపాలన్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి తప్ప అసోం రాష్ట్రం స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కులేదని స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేసామని, మళ్లీ దీనిపై రాస్తామని అసోం అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే అక్రమవలసదారులను వెనక్కి పంపే ప్రక్రియను బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) చేపట్టవలసి ఉంటుంది. మరో ముఖ్యమైన విషయం.. ఎవరినైతే తిరిగి వెనక్కుపంపించడానికి మనం సిద్ధమవుతామో, వారిని చేర్చుకోడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించాల్సి ఉంటుంది. దేశంలోనే భారీ డిటెన్షన్ సెంటర్‌ను పశ్చిమ అసోం గోల్‌పరా జిల్లాలో 2023లో ఏర్పాటు చేయకముందు ఆరు జిల్లా జైళ్లు డిటెన్షన్ సెంటర్లుగా పనిచేసేవి. 2021 ఆగస్టులో అసోం ప్రభుత్వం ఈ కఠినమైన జైళ్ల వంటి డిటెన్షన్ సెంటర్లను మానవతా దృక్పథంతో తాత్కాలిక ఆశ్రయ శిబిరాలుగా మార్చింది. ప్రస్తుతం మటియా శిబిరంలో మాత్రమే విదేశీయులుగా ప్రకటించిన అక్రమ వలసదారులను ఉంచుతున్నారు. ఇక్కడ ఉండే మొత్తం 270 మంది అక్రమవలసదారుల్లో ఈ 63 మంది బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యా ముస్లింలుగా గుర్తించారు. ఇంకా మరో 750 మంది రెండేళ్లు డిటెన్షన్‌లో ఉండిన తరువాత బెయిలుపై బయటపడ్డారు. వీరిలో చాలా మంది కోర్టుల్లో కేసులతో పోరాడుతున్నారు. కొవిడ్19 మహమ్మారి సమయంలో.. రెండేళ్లకు మించి డిటెన్షన్ సెంటర్లలో ఉంటున్న అక్రమవలసదారులను కొన్ని షరతులపై తక్షణం విడుదల చేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అక్రమ వలసదారులు తాము వేరే దేశానికి చెందినవారమని నిరూపించుకున్నా లేదా సంబంధిత డాక్యుమెంట్లు చూపించినా వారిని వెనక్కు పంపడం సులువవుతుంది. అయితే అటాంటి ధ్రువపత్రాలు వారి వద్ద లేకుంటే అరెస్ట్ చేసే అవకాశం ఎక్కువ. అలాగే తాము భారతీయులమని వాదించినప్పటికీ, సరైన ధ్రువీకరణ పత్రాలు లేనందున విదేశీ ట్రిబ్యునల్స్ వీరిని విదేశీయులుగా ప్రకటించినప్పుడు వారిని స్వస్థలాకు తిరిగి పంపించే ప్రక్రియ చాలా కష్టం. బంగ్లాదేశ్‌లో వలసదారులు ఎవరైనా తాము బంగ్లాదేశీయులమే అని క్షేత్రస్థాయిలో నిరూపించే ధ్రువపత్రాలు లేకుంటే వారిని తమ దేశంలో చేర్చుకోవడానికి అంగీకరించరు. ఇదే విధంగా రోహింగ్యాలను చేర్చుకోవడానికి మయన్మార్ ఒప్పుకోవడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా 1985లో కుదిరిన అసోం ఒప్పందం ప్రకారం 1971 మార్చి 24 తరువాత అసోంలోకి ప్రవేశించిన వారిని నిబంధనల ప్రకారం అక్రమవలసదారులుగా పరిగణిస్తారు. వారిని వెనక్కు పంపిస్తారు.

# బాబా రాందేవ్ కంపెనీ పతంజలి రికార్డు బద్దలు..

తొలి అడుగు, : పతంజలి ఫుడ్స్ తన మార్కెటింగ్ వ్యూహాన్ని మార్చుకుంది. అలాగే కస్టమర్లలో నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి మార్కెటింగ్‌పై చాలా డబ్బు ఖర్చు చేసింది. బాబా రామ్‌దేవ్ కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో ప్రకటనలు, అమ్మకాల ప్రమోషన్ కోసం తన మొత్తం ఖర్చులలో 2.5 శాతం ఖర్చు. బాబా రాందేవ్ కు చెందిన %ఖీవీజ+% కంపెనీ పతంజలి ఫుడ్స్, రోజువారీ వినియోగ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ఆదాయ రికార్డును బద్దలు కొట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ నికర లాభం 71.29 శాతం పెరిగి రూ.370.93 కోట్లకు చేరుకుంది. ఈ సమాచారాన్ని కంపెనీ సోమవారం స్టాక్ మార్కెట్‌కు అందించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.216.54 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.9,103.13 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఇది రూ.7,910.70 కోట్లుగా ఉంది. ఈ కాలంలో కంపెనీ వ్యయం రూ.8,652.53 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది రూ.7,651.51 కోట్లుగా ఉంది. పతంజలి ఫుడ్ లిమిటెడ్ ప్రకారం.. దాని అతిపెద్ద ఆదాయ వనరు కుకింగ్ ఆయిల్. ఆయిల్ ద్వారా అతని ఆదాయంలో భారీ పెరుగుదల ఉంది. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయంలో రూ.6,717 కోట్లు వంట నూనెల విభాగం నుండే వచ్చాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ సంఖ్య రూ. 5,483 కోట్లు కాగా, ఈసారి ఈ ఆదాయం 23 శాతం పెరిగింది. కంపెనీ ఖర్చు గురించి చెప్పాలంటే, పతంజలి ఫుడ్స్ తన మార్కెటింగ్ వ్యూహాన్ని మార్చుకుంది. అలాగే కస్టమర్లలో నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి మార్కెటింగ్‌పై చాలా డబ్బు ఖర్చు చేసింది. బాబా రామ్‌దేవ్ కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో ప్రకటనలు, అమ్మకాల ప్రమోషన్ కోసం తన మొత్తం ఖర్చులలో 2.5 శాతం ఖర్చు చేసింది. గత 10 త్రైమాసికాల్లో ఖర్చు చేసిన అత్యధిక మొత్తం ఇది. కంపెనీ బ్రాండ్ ప్రమోషన్ల కోసం స్టార్ల విషయానికొస్తే.. ప్రస్తుతం పతంజలి తన ప్రమోషన్‌ను శిల్పా శెట్టి, షాహిద్ కపూర్, ఎంఎస్ ధోని, భోజ్‌పురి నటుడు ఖేసరి లాల్ ద్వారా చేస్తున్నారు. పతంజలి ఫుడ్స్ తనకు లాభాలను ఆర్జించడమే కాకుండా గతంలో తన పెట్టుబడిదారులకు బంపర్ లాభాలను అందించింది. పతంజలి ఫుడ్స్ పెట్టుబడిదారులకు 19 శాతం రాబడిని అందించగా, 5 సంవత్సరాలలో కంపెనీ 78 శాతం బంపర్ రాబడిని ఇచ్చింది. ప్రస్తుతం ఆ కంపెనీ షేర్లు రూ.1,854 వద్ద ఉన్నాయి.




# ఆర్‌బిఐ బంగారు నిల్వలను ఎందుకు పెంచుతోంది?



తొలి అడుగు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడుతూ, భారతదేశం బంగారం వైపు మొగ్గు చూపడం అమెరికా డాలర్ నుండి దూరమవుతున్నదానికి సంకేతమా అని అడిగారు. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని తాకాయి. 2025లో ఇప్పటివరకు బంగారం ధర 10 శాతానికి పైగా పెరిగింది. సోమవారం బంగారం ధరలు 1.5 శాతానికి పైగా పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త టారిఫ్ ప్లాన్‌లను ప్రకటించిన తర్వాత ప్రపంచ వాణిజ్య యుద్ధం భయం కారణంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. ఆదివారం ట్రంప్ అన్ని ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకం విధించే ప్రణాళికలను ప్రకటించారు. ఇతర దేశాలు విధించిన రేట్లకు సరిపోయే పరస్పర సుంకాలను ఈ వారం ప్రకటిస్తానని, వాటిని వెంటనే అమలు చేస్తానని కూడా ఆయన చెప్పారు. ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాల సమయంలో బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా చూస్తారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. సోమవారం లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడుతూ, భారతదేశం బంగారం వైపు మొగ్గు చూపడం అమెరికా డాలర్ నుండి దూరమవుతున్నదానికి సంకేతమా అని అడిగారు. అయితే, ఆర్‌బిఐ వద్ద ఉన్న బంగారు నిల్వలతో సహా భారతదేశంలో పెరుగుతున్న బంగారు నిల్వలు ఏ అంతర్జాతీయ కరెన్సీని భర్తీ చేయడానికి ఉద్దేశించింది కాదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.ూాచీ× నివేదిక ప్రకారం.. ఆర్బీఐ బంగారం కొనుగోళ్లకు సంబంధించి, బ్యాలెన్స్ రిజర్వ్ పోర్ట్‌ఫోలియోను నిర్వహించడానికి సెంట్రల్ బ్యాంక్ బంగారాన్ని సేకరిస్తోందని సీతారామన్ ధృవీకరించారు. భారతదేశ విదేశీ మారక నిల్వలలో అమెరికా డాలర్ ప్రధాన భాగంగా ఉన్నప్పటికీ, ఆర్‌బిఐ ఇతర కరెన్సీలు, బంగారంలో కూడా నిల్వలను కలిగి ఉంది. ఈ చర్య డాలర్ నుండి వైదొలగాలని లేదా ప్రత్యామ్నాయ అంతర్జాతీయ పరిష్కార విధానాలపై దృష్టి పెట్టాలని సూచించే బదులు నిల్వలను ఉంచాలనే ఉద్దేశం భారతదేశం వ్యూహంలో భాగమని చెప్పారు. డీ-డాలరైజేషన్ గురించి ప్రపంచవ్యాప్త చర్చలు ఊపందుకున్న సమయంలో కొన్ని దేశాలు వాణిజ్యం, నిల్వలకు ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తున్న సమయంలో ఈ ప్రకటన వెలువడింది. అయితే, భారతదేశంలో బంగారు నిల్వలు పెరగడం అటువంటి మార్పుకు సూచన కాదని సీతారామన్ స్పష్టం చేశారు.

# కాళ్ల మధ్య దిండు పెట్టుకుని పడుకుంటే ఊహించని లాభాలు..!



తొలి అడుగు,, ఆరోగ్యం : ప్రతి ఒక్కరికి వేర్వేరు అలవాట్లు ఉంటాయి. కొందరికి కొన్ని అలవాట్లు పుట్టుకతోనే వస్తాయి. మరికొన్ని పెరుగుతూ వస్తాయి. ఉదాహరణకు నిద్రపోవడాన్ని తీసుకుందాం. కొంతమందికి దిండు లేకుండా నిద్రపోవడం ఇష్టం. మరికొందరు రెండు దిండ్లు తలకిందపెట్టుకుని నిద్రపోవడానికి ఇష్టపడతారు. అలాగే కొందరికి రెండు మోకాళ్ల మధ్య దిండు పెట్టుకుని నిద్రపోయే అలవాటు ఉంటుంది. అయితే, ఇలాంటి అలవాటు కారణంగా శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో తెలుసా..? వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాళ్ల మధ్య దిండు పెట్టుకుని నిద్రపోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అది ఎడమ వైపున అయినా లేదా కుడి వైపున అయినా మంచిదే అంటున్నారు. మీ ఎడమ లేదా కుడి వైపు పడుకునేటప్పుడు మీ కాళ్ళ మధ్య దిండును ఉంచుకోవడం మీ వెన్నెముకకు చాలా మంచిదని చెబుతున్నారు. ఈ అలవాటు మీ వెన్నెముకను నిటారుగా ఉంచడానికి సహాయపడుతుంది. నిటారుగా నిద్రపోవడం వల్ల తుంటి, దిగువ వెన్నెముకలో సమస్యలు వస్తాయి. ఇలా దిండుతో నిద్రపోతే మీకు ఎలాంటి సమస్యలు ఉండవని సూచిస్తున్నారు. ఎక్కువసేపు కూర్చుని పనిచేసే వారికి వెన్నెముక వంగిపోయే అవకాశం ఉంది. అందుకే మీరు మీ కాళ్ళ మధ్య దిండు పెట్టుకుని నిద్రపోయినప్పుడు అది మీ వెన్నెముకపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇది వెన్నునొప్పి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. మీ కాళ్ళ మధ్య దిండు పెట్టుకుని నిద్రపోవడం వల్ల శరీర స్థితిని నిర్వహించడానికి సహాయపడుతుంది. వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారికి దిండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు కూడా చెబుతున్నారు. మన దినచర్యలో నిద్ర ఒక ముఖ్యమైన భాగం. ఇది మన శరీరానికి విశ్రాంతినిస్తుంది. అలసట నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది. రోజూ తగినంత నిద్ర రాకపోవడం వల్ల డిప్రెషన్, డయాబెటిస్, ఊబకాయం, గుండెపోటు, అధిక రక్తపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వస్తాయి. ఇంకా, నిద్ర లేమి వల్ల కళ్ళు ఉబ్బడం, నల్లటి వలయాలు, చిరాకు, జ్ఞాపకశక్తి కోల్పోవడం, గందరగోళం, త్వరగా నిర్ణయాలు తీసుకోలేకపోవడం, సమాచారాన్ని విశ్లేషించలేకపోవడం, ఆకలి లేకపోవడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# యాంటీ ఏజింగ్ కోసం అద్భుతమైన ఫేస్ ప్యాక్..!



తొలి అడుగు, ఆరోగ్యం : తియ్యగా, ఆరోగ్యకరంగా ఉండే బెల్లం కేవలం ఆహారంలోనే కాకుండా చర్మ సంరక్షణలోనూ అద్భుత ప్రయోజనాలను అందిస్తుంది. దీంట్లోని పోషకాలు మన శరీరానికి మేలు చేయడమే కాకుండా మన ముఖంపై కూడా ప్రత్యేక ప్రభావాన్ని చూపుతాయి. బెల్లం ఉపయోగించటం వల్ల ముఖానికి ప్రకృతి ప్రసాదించిన సహజ మెరుగు లభిస్తుంది. బెల్లంలో పుష్కలంగా ఉండే ఐరన్ శరీరానికి ఎనర్జీను అందించడమే కాకుండా చర్మాన్ని కాంతివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి తగిన పోషణను అందిస్తుంది. అంతేకాకుండా దీంట్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ముఖంపై కలిగే మొటిమలను తగ్గించి, నల్లటి మచ్చలను పోగొట్టేలా పనిచేస్తాయి. చర్మం సహజంగా మృదువుగా మారేందుకు బెల్లంతో చేసిన ఫేస్ ప్యాక్ చక్కటి పరిష్కారం.

ఫేస్ ప్యాక్ తయారీ విధానం: బెల్లం ఫేస్ ప్యాక్ సిద్ధం చేసుకోవడం చాలా సులభం. ఒక చెంచా బెల్లం పొడి, ఒక చెంచా సెనగపిండి, కొద్దిగా పాలు తీసుకొని మిశ్రమాన్ని మెత్తటి పేస్టుగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి సమానంగా అప్లై చేసి, కనీసం 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తరువాత గోరువెచ్చని నీటితో కడిగితే ముఖం తాజాగా కాంతివంతంగా మారుతుంది. బెల్లంతో సహజ స్క్రబ్ తయారీ: ముఖానికి మరింత మెరుగు కోసం బెల్లంతో స్క్రబ్ చేసుకోవచ్చు. ఒక చెంచా బెల్లం పొడిలో తేనె, అల్లం రసం, కొద్దిగా నిమ్మరసం కలిపి మృదువుగా మర్దన చేయాలి. ఐదు నిమిషాల తర్వాత శుభ్రంగా కడిగితే చర్మంపై ఉన్న మృతకణాలు తొలగిపోతాయి.బెల్లం రోజ్ వాటర్ తో టోనర్: బెల్లాన్ని రోజ్ వాటర్ తో కలిపి కరిగించి.. ఆ నీటిని ముఖంపై స్ప్రే చేసుకున్నా చాలు. బెల్లంలో ఉండే యాంటీ ఏజింగ్ లక్షణాలు మన ముఖంలోకి వెళ్లి యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. బెల్లం తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే దీని సహజ గుణాలు చర్మాన్ని తాజాగా ఉంచడానికి సహాయపడతాయి. కాబట్టి ఇక నుంచి బెల్లాన్ని కేవలం మిఠాయిల్లో కాకుండా మీ బ్యూటీ రొటీన్‌లో కూడా చేర్చండి.

# ఈ కూరగాయలోని ఆరోగ్య ప్రయోజనాలు



తొలి అడుగు,, ఆరోగ్యం : మార్కెట్లో వేల సంఖ్యలో కూరగాయలు అందుబాటులో ఉన్నప్పటికీ, కొన్ని కూరగాయలు కొన్ని సీజన్లలో మాత్రమే లభిస్తాయి. మరికొన్ని కూరగాయలు శీతాకాలంలో మాత్రమే లభిస్తాయి. అలాంటి కూరగాయలలో ఒకటి చిక్కుడు. ఈ ఆకుపచ్చని కూరగాయ పోషకాలకు శక్తివంతమైనది. చిక్కుడులో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ కూరగాయలో విటమిన్లు ఎ, సి, కె లతో పాటు, ఇనుము, కాల్షియం, మెగ్నీషియం కూడా సమృద్ధిగా నిండి ఉంటాయి. ఇందులో ఉండే లుటిన్ వృద్ధాప్యంలో కంటిశుక్లం, దృష్టి లోపం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.ఇది తక్కువ కేలరీలు కలిగిన కూరగాయ. అంతే కాదు, ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది బరువు తగ్గే వారికి సహాయపడుతుంది. ఇది అధిక ఫైబర్ కలిగిన కూరగాయ, రక్తంలో చక్కెరను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మెగ్నీషియం కూడా చిక్కుడులో పుష్కలంగా లభిస్తుంది. దీనివల్ల నిద్రలేమి సమస్య తగ్గుతుంది. చిక్కుడులో జింక్ కంటెంట్ ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడంలో సహాయపడుతుంది. ఇది అనేక రకాల అనారోగ్యాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

బీన్స్‌లో ఇనుము, రాగి, జింక్, మెగ్నీషియం, భాస్వరం, ప్రోటీన్, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది మెదడు, గుండె, జీర్ణక్రియ, క్యాన్సర్ రక్షణ, చిగుళ్ల ఆరోగ్యం, మానసిక స్థితి మార్పులు, శక్తిని పెంచేవి వంటి లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చిక్కుడు పోషకాల సంపద. ఫైబర్ అధికంగా ఉండే ఈ కూరగాయలో మీ గుండెను రక్షించే ఫ్లేవనాయిడ్లు కూడా ఉంటాయి. ఇందులో ప్రోటీన్, ఫైబర్, ఫోలేట్, నియాసిన్, పిరిడాక్సిన్, రిబోఫ్లేవిన్, థియామిన్, సోడియం, పొటాషియం, కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, సెలీనియం, జింక్ వంటి పోషకాల పుష్కలంగా ఉన్నాయి.చిక్కుడును రెగ్యులర్ గా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. ఇది శరీరానికి తగిన శక్తిని అందించి వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇవి హృద్రోగాలు, క్యాన్సర్ వంటి సమస్యలను సైతం దూరం చేస్తాయి. చిక్కుడులో ఉండే క్యాల్షియం, విటమిన్ డి ఎముకలను దృడంగా మారుస్తుంది. గర్భిణీలు, బాలింతలు, వ్యాయామం చేసేవారు వీటిని తీసుకోవడం మంచిది.

# ఈ రెండు పండ్లను కలిపి తింటే ఎంత డేంజరో తెలుసా..?



తొలి అడుగు,, ఆరోగ్యం : పండ్లు మన ఆరోగ్యానికి చాలా అవసరం. వైద్యులు సైతం పండ్లు ఎక్కువగా తీసుకోవాలని పదేపదే చెబుతుంటారరు. పండ్ల ద్వారా ప్రొటీన్, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు శరీరానికి అందుతాయి. కొంతమంది వివిధ రకాల పండ్లను సలాడ్ రూపంలో తినడానికి ఇష్టపడతారు. అయితే, అరటిపండు, బొప్పాయి కలిపి తినడం మాత్రం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు ఫ్రూట్స్ కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి వివరిస్తున్నారు వైద్యులు. పూర్తి వివరాల్లోకి వెళితే. బొప్పాయి,అరటి పండు రెండు విభిన్న స్వభావం కలిగిన పండ్లు. అందుకే వాటిని కలిపి తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు వైద్యులు. బొప్పాయి, అరటిపండు కలిపి తింటే వాంతులు, కడుపునొప్పి, తలనొప్పి, వికారం, ఎసిడిటీ, గ్యాస్టిక్ ప్రాబ్లెమ్, అలర్జీ వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అంతేకాదు..ఉబ్బసం, ఇతర శ్వాసకోశ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందంటున్నారు. అరటి పండులో శరీరానికి అవసరమైన పొటాషియం, క్యాల్షియం లభించి శరీర కండరాలు కూడా బలపడతాయి. బొప్పాయి ని రెగ్యులర్ గా తినడం వల్ల కొలెస్ట్రాల్ ని అదుపులో ఉంచుతుంది. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండు శరీరాన్ని చల్లబరుస్తుంది. బొప్పాయి శరీరాన్ని వేడి చేస్తుంది. రెండు వేర్వేరు స్వభావాలు కలిగిన ఈ రెండు పండ్లను తినడం మంచిది కాదు. ఈ సమస్యలు కూడా సాధ్యమే అంటున్నారు. బొప్పాయి, అరటిపండును విడివిడిగా తినడం మంచిది. వాటిని విడివిడిగా తినడం వల్ల ఈ పండ్లలోని పోషకాలు మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అరటిపండులో కాల్షియం, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. బొప్పాయిలో విటమిన్లు ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, అలాగే అనేక బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివి. శ్వాస సమస్యలు ఉన్నవారు బొప్పాయి తినకపోవడం మంచిది. అరటి, బొప్పాయి కాంబినేషన్ తినడం వల్ల సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

అంతేకాదు..కామెర్లు సమస్యతో బాధపడుతున్నవారు కూడా బొప్పాయి అస్సలు తినకూడదంటున్నారు. ఇందులోని పపైన్, బీటా కెరోటిన్ కామెర్లు సమస్యను పెంచుతుందని చెబుతున్నారు. అరటిపండు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. బొప్పాయి పండు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విడిగా తింటే మంచిది. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే బొప్పాయి, అరటిపండు విడివిడిగా తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది.

# మామిడి ఆకుల్లో ఆరోగ్య మంత్రం..!



తొలి అడుగు, ఆరోగ్యం : మామిడిపండు.. అందరికీ ఎంతో ఇష్టమైన పండు.. పిల్లల నుంచి పెద్దల వరకు మామిడి పండు పేరు వినగానే నోట్లో నీళ్లురుతాయి..ఇది మంచి రుచిని మాత్రమే కాకుండా అనేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. కానీ, దీనితో పాటు, మామిడి ఆకులు కూడా ఆరోగ్యానికి ఎంతో విలువైనవని మీకు తెలుసా..? వీటిలో చాలా వరకు ఔషధ గుణాలు ఉన్నాయంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మామిడి ఆకులను శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారని చెబుతున్నారు. మామిడి ఆకులతో ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. మామిడి ఆకులతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణనులు. రక్తపోటును తగ్గించడం, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడం, ఉబ్బసాన్ని నియంత్రించడం, కడుపును ఆరోగ్యంగా ఉంచడం వరకు అనేక ఆరోగ్య సమస్యలలో మామిడి ఆకులు ప్రయోజనాలను అందిస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం, మామిడి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. మాంగిఫెరిన్, ఫ్లేవనాయిడ్లు వంటి అంశాలు వీటిలో కనిపిస్తాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తాయి. గ్లూకోజ్‌ను మెరుగుపరుస్తాయి. మామిడి చెట్టు ఆకులను సాంప్రదాయకంగా రక్తపోటును తగ్గించడానికి ఉపయోగిస్తారు. వాటిలో క్వెర్సెటిన్, ఐసోక్వెర్సిట్రిన్, ఆస్ట్రాగాలిన్ వంటి క్రియాశీల పదార్థాలు ఉంటాయి. ఇవి అధిక బిపిని తగ్గించడంలో సహాయపడతాయి. వీటితో పాటు, మామిడి ఆకులు బరువు తగ్గించడంలో, కాలేయంలో పేరుకుపోయిన మురికిని తొలగించడంలో, ఫంగస్‌ను వదిలించుకోవడంలో కూడా సహాయపడతాయి. మామిడి ఆకుల నుండి తయారుచేసిన కషాయాన్ని అతిసారం, విరేచనాలు, ఇతర కడుపు సంబంధిత వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. ఈ ఆకులలో టానిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను శాంతపరచడంలో సహాయపడతాయి. మామిడి ఆకులను తినడానికి సులభమైన మార్గం టీ లేదా కషాయం తయారు చేసుకోవడం. దీని పొడి కూడా అందుబాటులో దొరుకుతుంది. దీనిని గోరువెచ్చని నీటిలో మరిగించి తాగొచ్చు. కానీ ముందుగా, ఒక వైద్యుడు లేదా నిపుణుడి సలహా తీసుకోండి. మామిడి ఆకులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన ఫినాలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ వంటి వ్యాధుల వల్ల కలిగే వాపును తగ్గించడంలో సహాయపడతాయి.

## చూపులతోనే కైపెక్కిస్తున్న సలార్ బ్యూటీ..



తొలి అడుగు,,సినిమా : 2003లో వచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయినా .. శ్రియ రెడ్డి నటనకు మంచి మార్కులు పడ్డాయి. అలాగే అందంతోనూ ఆకట్టుకుంది ఈ భామ. ఆతర్వాత తెలుగులో ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేసింది ఈ బ్యూటీ ఆతర్వాత తెలుగు సినిమాల పై పెద్దగా ఆసక్తి చూపించలేదు. శ్రియ రెడ్డి తెలుగుతో పాటు తమిళ్, మలయాళ భాషల్లోనూ సినిమాలు చేసి అలరించింది. తెలుగులో అమ్మ చెప్పింది అనే సినిమాలో నటించింది. శ్రియ రెడ్డి.. ఈ అమ్మడి పేరు పెద్దగా తెలియక పోవచ్చు కానీ ఆమెను చూస్తే ఇట్టే గుర్తుపట్టేస్తారు. తెలుగులో అప్పుడప్పుడు సినిమాతో ఎంట్రీ ఇచ్చింది శ్రియ. ఈ సినిమాలో శ్రియ ప్రధాన పాత్రలో కనిపించి మెప్పించింది. 2003లో వచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయినా .. శ్రియ రెడ్డి నటనకు మంచి మార్కులు పడ్డాయి. అలాగే అందంతోనూ ఆకట్టుకుంది ఈ భామ. ఆతర్వాత తెలుగులో ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేసింది ఈ బ్యూటీ ఆతర్వాత తెలుగు సినిమాల పై పెద్దగా ఆసక్తి చూపించలేదు. శ్రియ రెడ్డి తెలుగుతో పాటు తమిళ్, మలయాళ భాషల్లోనూ సినిమాలు చేసి అలరించింది. తెలుగులో అమ్మ చెప్పింది అనే సినిమాలో నటించింది. శర్వానంద్ హీరోగా నటించిన ఈ సినిమాలో పోలీస్ పాత్రలో నటించింది. చాలా కాలం తర్వాత ఇప్పుడు మరోసారి ప్రేక్షకులను తన నటనతో కట్టిపడేసింది. ప్రభాస్ హీరోగా నటించిన సలార్ సినిమాలో మెప్పించింది శ్రియ రెడ్డి. ఈ సినిమాతో మరోసారి తెలుగు ప్రేక్షకులను మెప్పించింది ఈ క్రేజీ బ్యూటీ సలార్ సినిమా హిట్ అవ్వడంతో ఈ అమ్మడికి ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం సలార్ 2 లో నటిస్తుంది శ్రియ రెడ్డి. అలాగే పాప్ అం కళ్యాణ్ ఓజీలోనూ నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తన అందాలతో అభిమానులను కవ్విస్తుంది ఈ చిన్నది. వయసు పెరిగినా తరగని అందంతో ఆకట్టుకుంటుంది.

# అల్లు అర్జున్ ఓటు ఏ దర్శకుడికి



తొలి అడుగు,, సినిమా : పుష్ప 2 ది రూల్ ఆల్ ఇండియా ఇండస్ట్రీ హిట్ సాధించాక అల్లు అర్జున్ తర్వాతి సినిమా ఏంటనే దాని మీద తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఆడియన్స్ లోనూ విపరీతమైన ఆసక్తి పెరిగింది. దానికి తగ్గట్టే బాలీవుడ్ బయ్యర్లు ఇప్పటి నుంచే ఆ ప్రాజెక్టు తాలూకు బిజినెస్ డీల్స్ గురించి ఎంక్వయిరీ చేయడం మొదలుపెట్టారట.నిర్మాత ఎవరో తెలిస్తే అడ్వాన్స్ రూపంలో గాలం వేసేందుకన్న మాట. అయితే బన్నీ ముందు చేయాల్సింది త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్యాన్ ఇండియా మూవీ. గుంటూరు కారం తర్వాత ఏడాదికి పైగా మాటల మాంత్రికుడు ఈ స్క్రిప్ట్ మీదే వర్క్ చేస్తున్నారు. త్వరలోనే కొలిక్కి తెస్తారట.అయితే సెట్స్ కు ఎప్పుడు తీసుకెళ్లాలనేది హారికా హాసిని, గీతా సంస్థలు ఇంకా నిర్ణయం తీసుకోలేదని వినికిడి. ఇంకోవైపు ఆట్లీ అల్లు అర్జున్ కోసం కథను సిద్ధం చేసుకుని పెట్టాడు. ఒకవేళ గ్రీన్ సిగ్నల్ వస్తే వెంటనే మొదలుపెట్టేస్తాడు. లేదూ కొంచెం వెయిట్ చేయాలంటే సల్మాన్ ఖాన్ తో ప్లాన్ చేసుకున్న యాక్షన్ ఎంటర్ టైనర్ తో ప్రొసీడవుతాడు. ఆట్లీకి బన్నీ ఎస్ చెప్పింది నిజమేనట కానీ ఎప్పటి నుంచి అనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్సే. లేట్ అయినా పర్వాలేదు పర్ఫెక్ట్ గా ఉండాలనే ఉద్దేశంతో ఐకాన్ స్టార్ ప్రతి విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడు. అందుకే ప్రకటనకే ఇంత టైం పడుతోంది.అభిమానులకు ఇకపై స్పీడ్ పెంచుతానని హామీ ఇచ్చిన అల్లు అర్జున్ కు దాన్ని ప్రాక్టికల్ గా అమలు చేయడం అంత సులభం కాదు. ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో త్రివిక్రమ్ రాసుకున్న స్టోరీ గురించి ఇండస్ట్రీలో గొప్పగా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటిదాకా ఏ ఫాంటసీ మూవీలో లేని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయని చెబుతున్నారు.

# మెగా వేగంతో రావిపూడి సినిమా



తొలి అడుగు, ,సినిమా : సంక్రాంతికి వస్తున్నాంతో మూడు వందల కోట్ల బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి నెక్స్ట్ మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్నది ఓపెన్ సీక్రెట్. అఫీషియల్ గా ఇప్పటిదాకా ప్రకటన రానప్పటికీ వేర్వేరు వేదికల్లో, సందర్భాల్లో దీన్ని పదే పదే ఖరారు చేస్తున్నారు.ట్విస్ట్ ఏంటంటే ఇంకా ఫైనల్ వెర్షన్ లాక్ కాలేదట. స్క్రిప్ట్ పని జరుగుతోంది. ఏప్రిల్ లేదా మే నుంచి రెగ్యులర్ షూట్ ఉండొచ్చని సమాచారం. దానికన్నా ముందు ఒక అనౌన్స్ మెంట్ టీజర్ ని ప్రత్యేకంగా షూట్ చేసి అభిమానులకు కానుక ఇవ్వాలనేది రావిపూడి ఆలోచన. ఈ ఐడియా చిరుకు బాగా నచ్చడంతో త్వరలోనే తీయబోతున్నారు. ఇక అసలు విషయానికి వస్తే ఎంత ఆలస్యంగా మొదలుపెట్టినా ఖచ్చితంగా దీన్ని 2026 సంక్రాంతి బరిలో దింపుతానని అనిల్ రావిపూడి ఫిక్స్ అయ్యాడట. అంటే కేవలం ఆరేడు నెలల వ్యవధిలో షూట్, పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లు అన్నీ చేసేయాలి. వెంకటేష్ తో ఇలా చేసే అదరగొట్టిన అనిల్ ఇప్పుడు అదే ఫార్ములాని చిరు మీద కూడా వాడబోతున్నాడు.భీమ్స్ సంగీతంలో రెండు పాటల రికార్డింగ్ ఆల్రెడీ పూర్తయ్యిందని సమాచారం. నిన్న రాఘవేంద్రరావు దీని టైటిల్ సంక్రాంతి అల్లుడు అని క్యాజువల్ గా అన్నారో లేక నిజంగా టీమ్ మనసులో ఆ పేరు ఉందో ఇంకొంత కాలం ఆగిచూస్తే తెలుస్తుంది. ఈ లెక్కన గత కొన్నేళ్లలో అత్యంత వేగంగా పూర్తయిన సినిమాగా మెగా రావిపూడి మూవీ నిలుస్తుంది. ఇంకా విశ్వంభర విడుదల తేదీ ఖరారు కాలేదు. మే 9 అంటున్నారు కానీ అఫీషియల్ గా చెప్పే దాకా వేచి చూడాలి. చివరి దశలో దర్శకుడు వశిష్ట పనులు వేగవంతం చేశాడు. ఇది థియేటర్లలో అడుగు పెట్టాక చిరు ఫ్రీ అవుతారు.

# 'స్వాగ్' చూపించాడు.. 'సింగిల్' అవతారమెత్తాడు



తొలి అడుగు,,సినిమా : విలక్షణ చిత్రాలతో యువ ప్రేక్షకుల్లో తనకంటూ ఒక ఫాలోయింగ్ సంపాదించుకున్న నటుడు.. శ్రీ విష్ణు. ముందు క్యారెక్టర్ రోల్స్ చేసినా.. తర్వాత హీరో పాత్రలకు మారి, హిట్లు కొట్టడంతో తన స్థాయి పెరిగింది. శ్రీ విష్ణు సినిమా అంటే ఏదో ఒక వైవిధ్యం ఉంటుందనే భరోసా ప్రేక్షకుల్లో ఉంది. గత ఏడాది అతను 'స్వాగ్' మూవీతో ప్రేక్షకులను పలకరించాడు. విడుదలకు ముందు ఈ సినిమా మంచి హైపే తెచ్చుకుంది. కానీ ఆ అంచనాలకు తగ్గట్లు సినిమా లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఐతే బాక్సాఫీస్ దగ్గర ఓ మోస్తరు ఫలితాన్ని అందుకున్న ఆ చిత్రం.. ఓటీటీలో మాత్రం మంచి ఆదరణ దక్కించుకుంది. కొన్ని రోజుల పాటు ఆ సినిమా సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. థియేటర్లలో సరిగా ఆడకపోయినా.. ఈ స్పందన శ్రీ విష్ణుకు ఆనందాన్ని ఇచ్చే ఉంటుంది. ఈ ఉత్సాహంలో అతను తన కొత్త సినిమాల పనిలో పడిపోయాడు. తన నెక్స్ట్ రిలీజ్‌కు సంబంధించి ఈ రోజు అప్‌డేట్ కూడా వచ్చింది.శ్రీ విష్ణు నటిస్తున్న కొత్త చిత్రం పేరు ఈ రోజు ప్రకటించారు. 'సింగిల్' అనే ట్రెండ్ టైటిల్ పెట్టారీ చిత్రానికి. సోషల్ మీడియా కాలంలో పెళ్లి కాని వారిని సింగిల్ అని సంబోధిస్తూ కామెంట్లు చేయడం కామన్. ఈ మాట బాగా పాపులర్ అయింది. కాబట్టి ఇది యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే టైటిల్ అనే చెప్పాలి. ఈ సినిమా ఫస్ట్ లుక్ కూడా ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తోంది. శ్రీ విష్ణు నుంచి యూత్ ఆశించే అల్లరి ఈ సినిమాలో ఉంటుందనే అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద నిర్మాణ సంస్థ ప్రొడ్యూస్ చేస్తుండడం విశేషం.

# దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ విజయం

తొలి అడుగు,: కేన్ విలియమ్సన్ విజృంభించి శతకాన్ని నమోదు చేయగా, కాన్వే అద్భుత ఇన్నింగ్స్ ఆడినా దురదృష్టవశాత్తూ 97 పరుగుల వద్ద అవుటయ్యాడు. ముక్కోణపు సిరీస్‌లో న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాను 6 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. గడాఫీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కేన్ విలియమ్సన్, డెవాన్ కాన్వే తమ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. కేన్ విలియమ్సన్ విజృంభించి శతకాన్ని నమోదు చేయగా, కాన్వే అద్భుత ఇన్నింగ్స్ ఆడినా దురదృష్టవశాత్తూ 97 పరుగుల వద్ద అవుటయ్యాడు. వీరిద్దరి అద్భుత ప్రదర్శన న్యూజిలాండ్ విజయంలో కీలకంగా మారింది. 305 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు విజయం సాధించాలంటే సీనియర్ బ్యాట్స్‌మెన్ నిలబెట్టుకోవాలి. అందులోనూ కెప్టెన్ విలియమ్సన్ కీలకంగా నిలిచాడు. 72 బంతుల్లోనే శతకం పూర్తి చేసిన విలియమ్సన్ చివరికి 113 బంతుల్లో 133 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ డెవాన్ కాన్వే కూడా 97 పరుగులతో జట్టుకు శక్తినిచ్చాడు. వీరిద్దరి రెండో వికెట్ భాగస్వామ్యమే న్యూజిలాండ్ విజయానికి బలమైన పునాది వేసింది. దక్షిణాఫ్రికా ముందు బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. అరంగేట్ర మ్యాచ్‌లోనే మాథ్యూ బ్రిట్జ్కే 150 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. అతనికి వియాన్ ముల్డర్ 64 పరుగులతో సహకరించాడు. దక్షిణాఫ్రికా మంచి స్కోరు చేసినప్పటికీ, న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ ఆ జట్టు బౌలర్లను ధాటిగా ఎదుర్కొన్నారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, విల్ ఓ'రూక్ తలో 2 వికెట్లు పడగొట్టారు. మైఖేల్ బ్రేస్‌వెల్ 1 వికెట్ తీసుకున్నాడు. అయితే, భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో కేన్ విలియమ్సన్, డెవాన్ కాన్వే అద్భుత ప్రదర్శన చూపారు. వారి భాగస్వామ్యం దక్షిణాఫ్రికాపై కివీస్‌కు ఘన విజయాన్ని అందించింది.



# టీమిండియా స్టార్లకు డేంజర్..

తొలి అడుగు, : టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్లానింగ్, వ్యూహాలు ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారాయి. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో అతడు తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. టెస్టుల్లో వరుస వైఫల్యాలతో తీవ్ర విమర్శలపాలైన టీమిండియా.. తనకు అచ్చొచ్చిన వైట్‌బాల్ క్రికెట్‌లో దుమ్మురేపుతోంది. ఇంగ్లండ్‌తో తొలుత జరిగిన టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకున్న మెన్ ఇన్ బ్లూ.. ప్రస్తుతం జరుగుతున్న టీ20 సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను పట్టేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గర నుంచి పలువురు బ్యాటర్లు, బౌలర్లు తిరిగి ఫామ్‌ను అందుకోవడంతో మనకు ఢోకా లేదని, చాంపియన్స్ ట్రోఫీ కూడా మనదేనని అభిమానులు అంటున్నారు. అయితే భారత జట్టులో జరుగుతున్న పలు విషయాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ విషయంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. శ్రేయస్ అయ్యర్, శుబ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్.. ఈ ముగ్గురూ గత కొన్నేళ్లుగా భారత వన్డే జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తూ వస్తున్నారు. ఒకర్ని మించి ఒకరు పెర్ఫార్మ్ చేస్తున్నారు. గిల్ ఓపెనర్‌గా, అయ్యర్ ఫోర్త్ డౌన్‌లో, రాహుల్ 5వ పొజిషన్‌లో ఆడుతూ వస్తున్నారు. ఆయా పొజిషన్లలో 50కి పైగా యావరేజ్‌తో హాఫ్ సెంచరీలు, సెంచరీలు బాదుతూ తమ స్థానాలను పదిలం చేసుకున్నారు. కానీ కోచ్ గంభీర్ వ్యవహార శైలితో వీళ్ల కెరీర్‌లే డేంజర్‌లో పడేలా ఉన్నాయి. ముఖ్యంగా రాహుల్‌తో గౌతీ వ్యవహరిస్తున్న తీరు అతడ్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ-2025కి మరో వారం రోజులు కూడా టైమ్ లేదు. ఈ తరుణంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో ప్రయోగాల పేరిట తొలి మ్యాచ్‌లో గిల్‌ను ఫస్ట్ డౌన్‌లో ఆడించారు. నంబర్ 4లో తిరుగులేని రికార్డు ఉన్న అయ్యర్‌ను అసలు ప్లేయింగ్ ఎలెవన్‌లోకే తీసుకోలేదు. విరాట్ కోహ్లీ మోకాలి గాయం తగ్గకపోవడంతో టీమ్‌లోకి తీసుకుంటున్నామని ముందు రోజు రాత్రి అయ్యర్‌కు సమాచారం ఇచ్చారు. ఇది స్వయంగా శ్రేయస్ బయటపెట్టాడు. అటు నంబర్ 5లో లెఫ్ట్-రైట్ కాంబినేషన్ పేరిట రాహుల్‌ను కాదని అక్షర్ పటేల్‌ను ఆడిస్తున్నారు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు రాహుల్‌కు తగినంత బ్యాటింగ్ ప్రాక్టీస్, కాన్ఫిడెన్స్ అవసరం. అయినా అతడ్ని ఆఖర్లోనే ఆడిస్తున్నారు. హార్దిక్ పాండ్యాది కూడా ఇదే పరిస్థితి. అసలు బ్యాటింగ్ యూనిట్‌లో ఎవరి ప్లేస్ ఎక్కడో క్లారిటీ లేకపోవడం, ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎవరెవరు ఉంటారనే స్పష్టత లేకపోవడంతో గంభీర్‌పై విమర్శలు వస్తున్నాయి. ఇవేం పిచ్చి పనులు అంటూ అతడి మీద సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. ఆటగాళ్లలో అభద్రతా భావం సృష్టించడం సరికాదని.. వాళ్లకు భరోసా ఇవ్వాలంటూ



గంభీర్‌పై ఏకంగా వరల్డ్ కప్ హీరో జహీర్ ఖాన్ సీరియస్ అయ్యాడంటేనే సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్లేయర్లకు అండగా ఉండకపోతే టీమ్‌కే నష్టమని.. దీనికి భవిష్యత్తులో గౌతీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించాడు జహీర్. మరి.. గంభీర్ తన తప్పులను సరిదిద్దుకుంటాడేమో చూడాలి.

# ఆ బౌలర్‌కు బదులు కుల్దీప్‌నే ఆడించాలి:

తొలి అడుగు,: రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో కుల్దీప్ యాదవ్ సేవలను ఉపయోగించుకోవాలని భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా సూచించాడు. వరుణ్ చక్రవర్తితో పోల్చితే వన్డే ఫార్మాట్‌లో కుల్దీపే మెరుగైన బౌలర్ అనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. కుల్దీప్‌ను తుది జట్టులో చోటు కల్పించాల్సిందేనని పేర్కొన్నాడు. టీ20 ఫార్మాట్‌లో వరుణ్ చక్రవర్తి తిరుగు లేని బౌలర్ అన్నాడు. అయితే వన్డేలకు అతని బౌలింగ్ సరిపోదన్నాడు. అతనితో పోల్చితే కుల్దీప్



వన్డేల్లో చాలా బెటర్ అని అభిప్రాయపడ్డాడు. 2019 వన్డే ప్రపంచకప్‌లో కుల్దీప్ మెరుగైన బౌలింగ్‌తో అలరించిన విషయాన్ని రైనా గుర్తు చేశాడు. త్వరలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో వరుణ్ కంటే కుల్దీప్‌ను ఆడిస్తేనే టీమిండియాకు ప్రయోజనంగా ఉంటుందని రైనా పేర్కొన్నాడు.

# చరిత్రకు అడుగు దూరం



తొలి అడుగు,, : రోహిత్ శర్మ బ్యాట్ గర్జిస్తే ఎలా ఉంటుందో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేతో మరోసారి రుజువైంది. ఇన్నాళ్లూ ఫామ్‌లో లేక తీవ్రంగా ఇబ్బంది పడిన హిట్‌మ్యాన్.. ఇంగ్లీష్ టీమ్ మీద చెలరేగి ఆడాడు. ఫోర్లు, సిక్సులతో వాళ్లను ఊచకోత కోశాడు. ఏకంగా 7 సిక్సులతో చెడుగుడు ఆడుకున్నాడు. స్టన్నింగ్ సెంచరీతో హిట్‌మ్యాన్ ఈజ్ బ్యాక్ అని సింహనాదం చేశాడు. ఆ మ్యాచ్‌తో ఎన్నో పాత రికార్డులకు అతడు పాతర వేశాడు. ఇప్పుడు మరో క్రేజీ రికార్డుపై గురి పెడుతున్నాడు హిట్‌మ్యాన్. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌తో పాటు దిగ్గజ సారథి సౌరవ్ గంగూలీ రికార్డుపై కన్నేశాడు. సుదీర్ఘ కెరీర్‌లో 266 వన్డేలు ఆడిన రోహిత్.. 10,868 పరుగులు చేశాడు. 11 వేల పరుగుల క్లబ్‌లో చేరేందుకు మరో 132 పరుగుల దూరంలో ఉన్నాడు. బారాబతి స్టేడియంలో సెంచరీ బాదిన భారత సారథి.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రేపు జరిగే ఆఖరి వన్డేలోనూ భారీ సెంచరీ బాదితే అరుదైన క్లబ్‌లో చేరిపోతాడు. భారత్ తరఫున వన్డేల్లో 11 వేల క్లబ్‌లో చేరిన బ్యాటర్ల జాబితా చూసుకుంటే.. సచిన్‌తో పాటు సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ ఉన్నారు. 11 వేల మైలురాయిని అత్యంత వేగంగా అందుకున్న క్రికెటర్‌గా కోహ్లీ (10 సంవత్సరాల 302 రోజులు) ఉన్నాడు. వీళ్ల సరసన చేరేందుకు రోహిత్ ఉవ్విళ్లూరుతున్నాడు. ఇంగ్లండ్‌తో ఆఖరి మ్యాచ్‌తో ఈ క్లబ్‌లో జాయిన్ అవుతాడా? లేదా చాంపియన్స్ ట్రోఫీలో ఆ ఘనతను అందుకుంటాడా? అనేది చూడాలి.

# వి'రాటు'దేలేనా?



తొలి అడుగు, : టీమిండియా సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లి తన పేలవమైన ఫామ్‌ను ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కొనసాగిస్తున్నాడు. ఆదివారం కటక్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో కోహ్లి సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఇటీవల ముగిసిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లలో కోహ్లి పేలవమైన ఫామ్‌తో నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. ఫామ్‌ను అందుకోవాలనే లక్షంతో రంజీ ట్రోఫీలో సయితం బరిలోకి దిగాడు. ఆ మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం దొరికినా కోహ్లి సద్వినియోగం చేసుకోలేక పోయాడు. మరోసారి తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో కూడా విఫలమయ్యాడు. 8 బంతులు ఎదుర్కొన్న కోహ్లి ఐదు పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో విరాట్ వైఫల్యం జట్టును కలవరానికి గురి చేస్తోంది.వరుస అవకాశాలు లభిస్తున్నా కోహ్లి మాత్రం తన బ్యాటింగ్‌ను ఏమాత్రం మెరుగుపరుచుకోలేక పోతున్నాడు. ప్రతి మ్యాచ్‌లోనూ తక్కువ స్కోరుకే వికెట్‌ను పారేసుకుంటున్నాడు. కోహ్లి బ్యాటింగ్ తీరు అభిమానులను కలవరానికి గురిచేస్తోంది. అతను ఇలాగే ఆడితే రానున్న రోజుల్లో టీమిండియాలో చోటు కాపాడుకోవడం కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఒకప్పుడూ పరుగుల యంత్రంగా పేరున్న కోహ్లి ఇటీవల కాలంలో కనీసం 25 పరుగుల మార్క్‌ను కూడా అందుకోలేక పోతున్నాడు. దీన్ని బట్టి అతని ఫామ్ ఏ స్థాయిలో సాగుతుందో ఊహించుకోవచ్చు. కివీస్, ఆస్ట్రేలియా సిరీస్‌లతో పాటు దేశవాళీ, ఇంగ్లండ సిరీస్‌లలో కోహ్లి వరుస వైఫల్యాలు చవిచూస్తున్నాడు. ఇది కోహ్లితో పాటు టీమ్‌ను ఆందోళన కలిగించే అంశమే. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన కోహ్లి కొంతకాలంగా తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడంలో విఫలమవుతున్నాడు.